


క్రైస్తవ మాసపత్రిక
కృపా వాక్యము
www.preachers training school.in
నవంబరు
2025

Editor:

**Dr. K.G. Kumar,** Founder, President & Director, Preachers Training Schools

---

ఈ సంచికలో . . .


1. ఆరాధనయొక్క ప్రాముఖ్యతను గుర్తించితివా? - పి. చంద్రశేఖర్

2. లోకము ఆయనవెంట పోవుచున్నది - డి. శ్రీధరరావు

3. ఓ జీవన నేస్తమా జాగ్రత్త ! - 145 - కె. సంధ్యారాణి


---


## OWNERSHIP INFORMATION:

| | | |
|---|---|---|
| Publisher | : | Dr. K.G. Kumar |
| Printer | : | Mr. G. Venkateswarao |
| Owner | : | Dr. K.G. Kumar |
| Printing Press | : | Near Pindala Tank<br>Jawahar Street<br>Kakinada-533003 |
| Place of Publication | : | Turangi, Kakinada-533 016<br>D.No.7-113, Ravindranagar,<br>Turangi, Kakinada-533 016,<br>E.G.Dist., A.P., |
| Periodicity of Publication & Language | : | Monthly, Telugu & English |
| Nationality | : | Indian |

---

సింగిల్ కాపీ : 20/- సంవత్సరపు చందా : 200/- జీవితకాలపు చందా : 1500/-

మీ చందాను ఈ దిగువ బ్యాంకు అకౌంట్కైనను పంపవచ్చును

**ది సౌత్ ఇండియన్ బ్యాంక్, కాకినాడ**

RTGS Code: SIBL0000126 , అకౌంట్ నెం. 0126053000006977

ఫోన్ పే నెం. 9441754711

కృపావాక్యము మాసపత్రిక కావలసినవారు చందా పంపవలసిన చిరునామా



ఎడిటర్, కృపావాక్యము cell: 9849031095, 9441754711

రవీంద్రనగర్, తూరంగి

కాకినాడ-533016, తూ.గో.జిల్లా, ఆం.ప్ర., ఫోన్: 2342125

Email: kedarisetti_2000@yahoo.com

Website: www.preacherstrainingschool.in

# క్రీస్తువాక్యము

CHURCH OF CHRIST

Pleading for the Unity of Brotherhood

క్రీస్తుసంఘము. మత్త. 16:18, ఎఫె. 1:22,23, కొల. 1:18,24, రోమా 16:16

సంపుటి 28 నవంబరు 2025 సంచిక 11


## ఆరాధనయొక్కప్రాముఖ్యతను నీవు గుర్తించితివా?


పి. చంద్రశేఖర్, M.A., B.D.
PT School 9666526240


ఆరాధన అను మాట "ప్రొస్కునియో" అను గ్రీకు పదము నుండి వచ్చెను. దీని అర్థమేమనగా సాష్టాంగపడుట, ఘనపర్చుట. ప్రోస్ అనగా ముందుకు వంగుట, కునియో అనగా ముద్దు పెట్టుట అని అర్థము. ఒక రాజ్యములోని ప్రజలు తమ రాజునకు శిరస్సు వంచి భయభక్తులతో కూడిన గౌరవమును ప్రదర్శించుటను సూచించుచున్నది. అనాదికాలము నుండి మానవుడు దేవుని ఆరాధించవలెనను భావము కలవాడు (ఆది. 18:1-2).

జ్ఞానముగల ప్రతి జీవియు మరియు దేవదూతలు, ఆయనను ఆరాధిస్తున్నారు. "నీవే, అద్వితీయుడైన యెహోవా, నీవే ఆకాశమును మహాకాశములను వాటి సైన్యమును, భూమిని దానిలో ఉండునది అంతటిని, సముద్రములను వాటిలో ఉండునది అంతటిని సృజించి వాటినన్నిటిని కాపాడువాడవు. ఆకాశ సైన్యమంతయు నీకే నమస్కారము చేయుచున్నది" (నెహె. 9:6). ఇశ్రాయేలీయులు చేయు ఆరాధనలు దేవునికి ప్రీతికరముగా లేకపోయినవి వారు దేవునిని విడిచి సాతానీయ చర్యలకు దిగజారిపోయారు. జనులు రాతి, కర్ర లోహములతో చేసిన విగ్రహములను ఆరాధించ మొదలుపెట్టిరి. "మీరు విగ్రహములను చేసికొనకూడదు. చెక్కిన ప్రతిమనుగాని బొమ్మనుగాని నిలువపెట్టకూడదు. మీరు సాగిలపడుటకు ఏదొక రూపముగా

చెక్కబడిన రాతిని మీ దేశములో నిలుపకూడదు. నేను మీ దేవుడనైన యెహోవాను. నేను నియమించిన విశ్రాంతి దినములను మీరు ఆచరింపవలెను, నా పరిశుద్ధ మందిరమును సన్మానింపవలెను, నేను యెహోవాను'' (లేవి. 26:1-2).

ఆనాడు వారు కర్ర, రాతి, లోహములతో చేయబడిన విగ్రహములను ఆరాధిస్తే ~~ఈ~~నాడు కొందరు క్రైస్తవులు స్వార్థము, ధనము, వ్యాపారము, సౌందర్యము, సౌఖ్యము, ఆస్తి, అధికారము, గొప్పతనము అనువాటిని ఆరాధిస్తున్నారు. మానవునికి ఆహారము తినుట ఎంత సహజమో అట్లే ప్రతి వ్యక్తి హృదయములో జన్మతో ఉద్భవించినట్లు ప్రేరణ. సృష్టి ఆరంభము నుండి మానవుడు సూర్యుని క్రిందనున్న ప్రతిదానిని సూర్యునితో సహా ఆరాధించి యుండెను.

1 మానవుడు దైవసృష్టిని ఆరాధించవచ్చునా? "అట్టివారు దేవుని సత్యమును అసత్యమునకు మార్చి, సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. యుగములవరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు, ఆమేన్ (రోమా 1:25).

2 మానవుడు మానవ సృష్టిని ఆరాధించవచ్చునా? మానవుల చేతులతో నిర్మించ బడిన విగ్రహములను (బంగారము, వెండి, చెక్క, రాయి, పంచలోహములతో చేయబడినవి) "కాబట్టి మనము దేవుని సంతానమైయుండి, మనుష్యుల చమత్కార కల్పనలవలన మల్చబడిన బంగారమునైనను వెండినైనను రాతినైనను దేవత్వము పోలియున్నదని తలంపకూడదు'' (అపో.కా. 17:29).

"చెక్కడపు పనివాడు విగ్రహమును చెక్కుటవలన ప్రయోజనమేమి? పనివాడు మూగబొమ్మను చేసి తాను రూపించినదానియందు నమ్మిక యుంచుట వలన ప్రయోజనమేమి? అబద్ధములు బోధించు పోతవిగ్రహములయందు నమ్మిక యుంచుటవలన ప్రయోజనమేమి? కఱ్ఱనుచూచి మేలుకొమ్మనియు, మూగరాతిని చూచి-లెమ్మనియు చెప్పువానికి శ్రమ, అది ఏమైన బోధింప గలదా? అది బంగారముతోను వెండితోను పూతపూయబడెను గాని దానిలో శ్వాసమెంత మాత్రమును లేదు'' (హబ. 2:18-19, యిర్మి. 10:4-5).

3. మానవుడు సాటి మానవుని ఆరాధించవచ్చునా? మానవుడు తన సాటి మానవుని ప్రేమించాలి, గౌరవించాలి గాని పూజింపరాదు. దేవుడొక్కడే పూజార్హుడు అనగా

పూజింపతగినవాడు. "ఆయన తన ప్రజలకు విమోచనము కలుగజేయువాడు తన నిబంధన ఆయన నిత్యముగా ఉండ నిర్ణయించువాడు. ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది" (కీ. 111:9).

"లుస్త్రలో బలహీన పాదములుగల యొకనిని పౌలు నీ పాదములు మోపి సరిగా నిలువుమని, బిగ్గరగా చెప్పినప్పుడు అతడు గంతులువేసి నడువసాగెను. జనసమూహములు పౌలు చేసిన దాని చూచి, లుకయోనియ భాషలో-దేవతలు మనుష్య రూపము తాల్చి మన యొద్దకు దిగి వచ్చియున్నారని కేకలువేసి, బర్నబాకు ద్యుపతి అనియు, పౌలు ముఖ్యప్రసంగియైనందున అతనికి హెర్మే అనియు పేరుపెట్టిరి. పట్టణమునకు ఎదురుగా ఉన్న ద్యుపతి యొక్క పూజారి యెడ్లలను పూదండలను ద్వారముల యొద్దకు తీసికొనివచ్చి సమూహముతో కలిసి, బలి అర్పింపవలెనని యుండెను. అపొస్తలుడైన బర్నబాయు పౌలును ఈ సంగతి విని, తమ వస్త్రములు చించుకొని సమూహములోనికి చొరబడి అయ్యలారా, మీరెందుకీలాగు చేయుచున్నారు? మేముకూడ మీ స్వభావమువంటి స్వభావముగల నరులమే. మీరు ఈ వ్యర్థమైన వాటిని విడిచిపెట్టి, ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోఉండు సమస్తమును సృజించిన జీవముగల దేవునివైపు తిరుగవలెనని మీకు సువార్త ప్రకటించుచున్నాము" అని చెప్పిరి (అపొ. 14:7-15).

"అపొస్తలుడైన పేతురు కైసరయలో ఉన్న కొర్నేలి ఇంటి లోపలికి రాగా కొర్నేలి పేతురును ఎదుర్కొని అతని పాదములమీద పడి నమస్కారము చేసెను. అందుకు పేతురు-నీవు లేచి నిలువుము, నేనుకూడ నరుడనే అని చెప్పి అతని లేవనెత్తెను" మనిషిని మనిషి ఆరాధించకూడదు అను సత్యమును పేతురు మరొకసారి తెలియజేసెను (అపొ.కా. 10:23-26).

**4.** <u>దేవదూతలను ఆరాధించవచ్చునా?</u> పత్మాసు ద్వీపములో పరవాసిగా ఉన్న యోహానుకు తనకు దర్శనములు చూపుచున్న దూత పాదముల యెదుట నమస్కారము చేయుటకు సాగిలపడగా, అతడు "వద్దు సుమీ, నేను నీతోను, ప్రవక్తలైన నీ సహోదరులతోను, ఈ గ్రంథమందున్న వాక్యములను గైకొనువారితోను సహదాసుడను; దేవునికే నమస్కారము చేయుమని చెప్పెను" (ప్రక.22:8-9, 19:9-10). ప్రియమైన మిత్రులారా మనము పరలోకపు దేవదూతలను ఆరాధించకూడదు.

5. <u>సాతానుని ఆరాధించవచ్చునా?</u> ప్రభువైన యేసు సాతానుచే శోధించబడు సమయమున అపవాది మిగుల ఎత్తయిన యొక కొండమీదికి ఆయనను తోడుకొనిపోయి, యీ లోకరాజ్యములన్నిటివాటి మహిమను ఆయనకు చూపి నీవు సాగిలపడి నాకు నమస్కారము చేసిన యెడల వీటినన్నిటిని నీకిచ్చెదనని ఆయనతో చెప్పగా-యేసు వానితో సాతానా పొమ్ము ప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపుము అని వ్రాయబడి యున్నదని చెప్పెను (మత్త. 4:7-9).

ఈనాడు అనేకులు ఆరాధనయొక్క ప్రాముఖ్యతను గుర్తించుట లేదు. ఇశ్రాయేలీయులు విశ్రాంతి దినమును ఏ విధముగా ఆచరించిరో తెలుసుకొనుట మనకు ఎంతైనా అవసరము.

ఎ) "ఏడవ దినము నీ దేవుడైన యెహోవాకు విశ్రాంతిదినము. దానిలో నీవైనను నీ కుమారుడైనను నీ కుమార్తెయైనను నీ దాసుడైనను, నీ దాసియైనను, నీ పశువైనను, నీ యిండ్లలో నున్న పరదేశియైనను ఏ పనియు చేయకూడదు" (నిర్గమ 20:10, లేవి. 23:3, యిర్మి. 17:21,22).

బి) "విశ్రాంతి దినమున ఏ ఇశ్రాయేలీయుడు తన ఇంట అగ్ని రాజబెట్టకూడదు మరియు వంటకు కట్టెలు కూడ ఏరకూడదు" (నిర్గ. 35:3).

సి) విశ్రాంతి దినమున యెరూషలేము గుమ్మములు తెరువరాదు (నెహె. 13:19, యిర్మి. 17:21,22).

డి) విశ్రాంతి దినమును సామాన్య దినముగా ఎంచకూడదు (యెహె. 23:38).

ఇ) విశ్రాంతి దినము ఎప్పుడు పోవునా అని తలంచరాదు (ఆమోసు 8:5,6).

ఎఫ్) విశ్రాంతి దినము మీరినవారు మరణమునకు తగినవారు (సంఖ్యా. 15:32-36).

ప్రియమైన స్నేహితులారా ఆదివారం క్రైస్తవుల ఆరాధన దినము. కొంతమంది క్రైస్తవుల దృష్టిలో ఆదివారము అంటే సెలవు దినము. ఆ రోజు కుటుంబసమేతంగా క్రొత్తగా రిలీజైన సినిమాకు, ఎగ్జిబిషన్ లేక సందర్శించతగిన స్థలాలకు వెళ్ళెదరు. మరికొందరు బంధువులను తమ గృహమునకు ఆహ్వానించుట, బంధువుల గృహమునకు వీరు వెళ్ళుట చేయుదురు. బంధువులను, స్నేహితులను ఆహ్వానించుట పాపము కాదు గాని అది ప్రభువు పునరుత్థానుడైన దినము, మనము ఆయనను

స్తుతించి, కృతజ్ఞతాస్తుతులు చెల్లించవలసిన సమయము. “కొందరు మానుకొనుచున్నట్టుగా, సమాజముగా కూడుట మానక, ఒకనినొకడు హెచ్చరించుచు, ఆ దినము సమీపించుట మీరు చూచినకొలది మరియెక్కువగా ఆలాగు చేయుచు, ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము” (హెబ్రీ 10:24-25).

మరికొంతమంది ఆరాధనకు క్రమముగా రారు వారిని ఎందుకు రాలేదు అని అడిగితే ఆరాధన స్థలము మాకు దూరముగా ఉన్నది కాబట్టి మేము రాలేకపోవు చున్నాము అని చెప్పుదురు. దేవునిని ఆరాధించుటకు విశ్వాసులకు తండ్రిగా పిలువబడిన అబ్రాహాము మరియు నపుంసకుడు మనకు మంచి మాదిరిగా ఉన్నారు (ఆది. 22:4, 8:26-27).

మరికొంతమంది ఆరాధనకు క్రమముగా మానకుండా వస్తారు గాని సమయమునకు రారు. ఆలస్యంగా వస్తారు. ప్రభురాత్రి భోజనము లేక కానుకలు సేకరించుటకు పది నిమిషముల ముందు హాజరగుదురు. ఇది క్రమము కాదు ప్రతి క్రైస్తవుడు సమయమును పాటించాలి, పాటించనివాడు క్రైస్తవుడే కాదు (కొల. 4:5, ఎఫె. 5:16, 1 కొరి. 14:40).

మరికొంతమంది క్రైస్తవులు ఆదివారం సెలవు దినము గనుక ఆ రోజు వివాహములు, గృహప్రవేశములు, నిశ్చితార్ధములు, ప్రధాన కార్యక్రమములు, జన్మదిన వేడుకలు ఏర్పాటుచేసి ఆరాధనకు ఆటంకము కలుగజేసెదరు. వారు ఆరాధన మాని తోటి క్రైస్తవులను కూడా ఆరాధన మానివేయునట్లు ప్రోత్సహించెదరు. ప్రియమైన సహోదరి, సహోదరులారా మనము అన్ని విషయములలో క్రీస్తువలె మాదిరిగా ఉండి, మన తోటి క్రైస్తవులకు అన్ని విషయములలో ముఖ్యముగా ఆదివారపు ఆరాధన విషయములో మాదిరిగా ఉండుట ఆవశ్యము. ఆరాధనయొక్క ప్రాముఖ్యతను గుర్తించుము. పాఠకులందరికి ప్రభువు శుభములు కలుగజేయును గాక! మీకు నా వందనములు.

***

# లోకము ఆయనవెంట పోవుచున్నది

ఓ. శ్రీధరరావు, M.A.,
PT School 9154927278

**మూలవాక్యము:** యోహా. 12:19

**పరిచయము:**

ప్రభువునందు ప్రియమైన "కృపావాక్యము" పాఠకులకు ప్రభువైన యేసుక్రీస్తు నామమున అందరికి వందనములు.

యేసుక్రీస్తు శరీరధారిగా ఉన్నప్పుడు సువార్త ప్రకటిస్తూ సంచరించుచున్న దినాలలో అనేకులు ఆయన బోధ వినుటకు ఆయనను వెంబడించిరి. అనేకులు స్వస్థత పొందిరి. కనుక యూదులలో కొందరు ఆయనను చంపవలెనని ప్రయత్నము చేయుచుండిరి. యోహాను 17:1 ఎందుకనగా ఆయనను వెంబడించువారి సంఖ్య అధికముగా ఉండెను.

1. **యూదులలో అనేకులు ఆయనవెంట పోయిరి (యోహా. 5:18):** మొదటిగా యేసుక్రీస్తును వెంబడించుటకు సందేహపడినను ఆయన చేయు అద్భుతములు, సూచకక్రియలు, మహత్కార్యములు అవన్నియు చూసినవారు ఆయనను వెంబడించుచుండిరి. ఈ విషయాలు యూదులలో అనేకులకు ఇబ్బందిగా మారెను (యోహా. 7:15, 12:11).

2. **సమరయులలో అనేకులు ఆయనవెంట పోవుచుండిరి (యోహా. 4:40):**
   ఎ) సమరయ స్త్రీ క్రీస్తు సువార్త విని ఆయనను ప్రకటించింది. యోహా. 4:1-39
   బి) సమరయులు స్త్రీ మాట విని యేసునొద్దకు వచ్చి ఆయనయందు విశ్వాసముంచిరి. యోహా. 4:40
   సి) ఫిలిప్పు సమరయ పట్టణములో సువార్త ప్రకటింపగా సమరయులలో అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి, బాప్తిస్మము పొందిరి. అపొ.కా. 8:11-21

3. **అధికారులలో అనేకులు ఆయనవెంట పోయిరి (యోహా. 4:41-42):**
   ఎ) నీకొదెము యూదుల అధికారి యేసుక్రీస్తుకు రహస్య శిష్యుడుగా మారెను. యోహాను 3:1-10
   బి) అయినను అధికారులలో కూడా అనేకులు ఆయనయందు విశ్వాసముంచిరి. యోహా. 12:42

సమాజములో నుండి వెలివేయబడుదువేమో అని ఆయనను బహిరంగముగా ఒప్పుకోలేదు.

**4. <u>అన్యజనులలో అనేకులు ఆయనను వెంబడించిరి (యెష. 2:2, మత్త. 12:21):-</u>**

ఎ) సమస్త అన్యజనులు విశ్వాసమునకు విధేయులు అగునట్లు. రోమా 16:25

బి) దేవుడు విశ్వాసమూలముగా అన్యజనులను నీతిమంతులుగా తీర్చునని. గలతీ 3:8

సి) అన్యజనులు దేవుని వాక్యమును అంగీకరించిరి. అపో.కా. 11:1

డి) అన్యజనులు దేవుని మహిమపర్చిరి. అపో.కా. 13:48

**5. <u>లోకము ఆయనవెంట పోవుచున్నది (యోహా. 12:9):-</u>**

ఎ) సామాన్య జనులు ఆయనను చూచుటకు అయనయొద్దకు పోవుచుండిరి.

బి) యేసుక్రీస్తు లాజరును మృతులలో నుండి లేపిన అనేకులు యేసునందు విశ్వాసముంచిరి. యోహా. 12:11

సి) సమస్త జనులు ఆయనను వెంబడించుచుండిరి. అపో.కా. 2:38, 42

**6. <u>నీవు ఆయనవెంట వెళ్లుచున్నావా?:-</u>**

ఎ) యేసుక్రీస్తు మన అందరికి ఆయన ఆహ్వానము ఇస్తున్నాడు. మత్త. 11:28

బి) నాయందు విశ్వాసముంచువారు నాయందు కాదు నన్ను పంపినవానియందే విశ్వాసముంచుచున్నాడు. యోహాను 12:44

నీవు ఎవరి వెంట వెళ్లుచున్నావు లోకము వెంట, సాతాను వెంట, ధనము వెంట, రాజకీయ నాయకుల వెంట, అధికారుల వెంట వెళ్లుచున్నావా ఎవరి వెంట వెళ్లుచున్నావు?

యేసుక్రీస్తువెంట వెళ్లినట్లు అయితే నిత్యజీవము దొరుకును. యోహాను. 3:16, 1 యోహా. 5:11 అనగా సువార్తకు విధేయుడవు అయితే వాక్యం విని, విశ్వాసముంచి, మారుమనస్సు పొంది ఒప్పుకొని పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము, అప్పుడు నీవు ఆయనను వెంబడించినవాడవవుదువు.

ప్రియసహోదరుడా, సహోదరి నీవు క్రీస్తువెంట వెళ్లునట్లు నిర్ణయించుకో అది నీకు సమాధాము కలుగజేయును అట్టి కృపాభాగ్యము దేవుడు దయచేయును గాక. అందరికి వందనములు

కె. సంధ్యారాణి, B.A.
పి.టి.స్కూల్

కృపావాక్యము చదువరులకు నా హృదయపూర్వక వందనములు.

క్రైస్తవులుగా మనం భక్తిలో భాగంగా ప్రార్థనా శక్తిని కలిగియుండాలి. క్రైస్తవుని జీవితం ప్రార్థనమీదనే ఆధారపడియున్నది. ప్రార్థన అనేది మనం ఎల్లప్పుడు చేయాలి. మరిముఖ్యముగా నీతిమంతులుగా వుండి మనం దేవునికి ప్రార్థించేవారిగా వుండాలి.

**భక్తిహీనులు అర్పించు బలులు యెహోవాకు హేయములు యథార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందకరము.** భక్తిహీనుల మార్గము యెహోవాకు హేయము నీతిననుసరించువానిని ఆయన ప్రేమించును (సామె 15:8,9).

ప్రియులారా యథార్థవంతుల ప్రార్థన ఆయనకు ఆనందమంట ఎందుకనగా వారు ఆయన బిడ్డలు. అంతే కానీ లోకంతో స్నేహం చేసి సాతాను క్రియలు చేసేవారు ఆయన బిడ్డలు కాదు, ఆయన వారి ప్రార్థనను అంగీకరించడు.

దేవుడు పాపుల మనవి ఆలకింపడని యెరుగుదుము; ఎవడైనను దేవభక్తుడై యుండి ఆయన చిత్తముచొప్పున జరిగించిన యెడల ఆయన వాని మనవి ఆలకించును (యోహాను 9:31).

ప్రియులారా ఈ లోకపు శ్రమలను, శోధనలను మనం తట్టుకోవాలన్నా, వాటిని జయించాలన్నా ప్రార్థన అనేది చాలా అవసరము. ప్రభువువారు కూడా తాను అప్పగింపబోవు రాత్రి శిష్యులతో మాట్లాడుతూ అన్న మాటలను చూడుడి.

మీరు శోధనలో ప్రవేశించకుండునట్లు మెలకువగా ఉండి ప్రార్థన చేయుడి; ఆత్మ సిద్ధమే గాని శరీరము బలహీనమని పేతురుతో చెప్పి (మత్తయి 26:41).

ప్రియులారా చాలామంది నాకే అన్నికష్టాలు వస్తున్నాయి లేక శోధనలు వస్తున్నాయి నా కెందుకు ఈ కష్టాల అని బాధపడుతూ వుంటారు. ఒక వేళ మన ప్రవర్తన దేవునికి యెడల సరిగా లేదేమో లేదంటే దేవుడు మనల్ని పరీక్షిస్తున్నాడేమో అని మనల్ని మనమే ధైర్యపరచుకొని దేవునిలో ముందుకు సాగిపోవాలి. అంతే కానీ దేవున్ని నిలదీసే హక్కు మనకు లేదు.

ఇకస్త్రీలగా మనం దేవునికి ఎప్పుడు ప్రార్థన చేసిన ముసుగు వేసికొని ప్రార్థించాలి. ఇది నేను కాదు దేవుని వాక్యమే ఇలాగున సెలవిస్తుంది.

మీలో మీరే యోచించుకొనుడి; స్త్రీ ముసుకులేనిదై దేవుని ప్రార్థించుట తగునా? (1 కొరి. 11:13).

ప్రియులారా ఈ దినాల్లో ఎంతమంది స్త్రీలు ముసుగు వేసుకొని కూర్చుంటున్నారు ఆరాధనలో, ఎంతమంది ఇంటివద్ద ప్రార్థించేటప్పుడు ముసుకు వేసుకొని దేవునికి ప్రార్ధన చేస్తున్నారు ఆలోచన చేయాలి.

ఒకప్పుడు వివాహమైన స్త్రీలు చాలా చక్కగా చీరకట్టుకొని ఆరాధనకు వచ్చేవారు అలాగుననే వివాహం కానివారు నిండుగా వుండే పంజాబి డ్రెస్సులు గాని లేక లంగావోనిలు గాని కట్టుకొని వచ్చేవారు. వారు ముసుగు కూడా చక్కగా వేసుకొని దేవున్ని ఆరాధించేవారు.

మరి ఇప్పటి కాలంలో ముసుకు వేసుకోవటానికి చీరలు ఎక్కడ కడుతున్నారు. డ్రస్సులు లేక ప్యాంటు టీషర్టు. ఒకవేళ డ్రస్సు వేసుకొన్న దానిమీదకి చున్నీ వేసుకోవటం లేదు. ఎందుకనగా ఫ్యాషన్. కనుక ప్రియులారా స్త్రీలు నరకానికి పోయే మార్గాలు చాలా సులువుగానే వున్నవి.

ఇతర దేశస్థులంతా మన భారతదేశ సంప్రదాయాలను మరిముఖ్యముగా మన చీరకట్టును వారు ఎంతగానో ప్రేమిస్తారు, గౌరవిస్తారు. అయితే మనవాళ్లేమో ఇతరదేశస్థుల పొట్టి పొట్టి బట్టలను ధరించుటకు ఇష్టపడి వాటిని వేసుకుంటున్నారు. ఎక్కడ కనిపిస్తుంది మన భక్తి అంటే మనం వేసుకొనే బట్టలనుంచి, మన మాటతీరు, మన సకల ప్రవర్తనంతటిలోను మన భక్తి జీవితం ఇతరులకు స్పష్టంగా కనిపిస్తుంది.

అందుకే ప్రభువువారు అంటున్న ఈ మాటలను చూడుడి.

ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును (మత్తయి 7:21).

కనుక ప్రియసోదరీ అన్యజనులు కూడా వారికి కష్టమొచ్చినప్పుడు ప్రభువా, ప్రభువా కాపాడు అంటారు కానీ దానివలన ప్రయోజనమేమియు లేదు. అలాగుననే మనం కూడా నామకార్థపు భక్తిని చేస్తే ప్రయోజనమేమియు వుండదు.

కనుక ఆయన బిడ్డలముగా మనము ఆయనను యథార్థముగా ఆరాధించేవారముగా మరియు ప్రార్థించేవారముగా వున్నప్పుడే తండ్రియైన దేవుడు మన ప్రతి అవసరమును తీర్చునని గుర్తెరిగి నడుచుకుందాము.

చెప్పండి ప్రోత్సహించండి పంపించండి

# ఉచిత బైబిల్ ట్రైనింగ్

## పి.టి. స్కూలునందు

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ 2026 జనవరి 19

→ 1 సం॥ (D.Th.) లేదా 2 సం॥ (B.Th.) తెలుగు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : పదవ తరగతి ఫెయిల్ లేక ఆ పైన

→ 1 సం॥ (D.Th.) లేదా 3 సం॥ (B.B.S. or B.D.) ఇంగ్లీషు మీడియం బైబిల్ ట్రైనింగ్ కొరకు
విద్యార్హతలు : ఇంటర్ ఫెయిల్ లేక ఆ పైన
**(గ్రీకు, ఇంగ్లీషు నేర్పుట మా ప్రత్యేకము)**

**చేతివృత్తులు** : 1) టైపు 2) టైలరింగ్ 3) కంప్యూటర్ 4) టి.వి. & సెల్‌ఫోన్ నేర్పబడును.

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొనిరావలెను**

## నెలసరి స్టైఫండ్ రూ.600

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

క్రీస్తు ప్రభువుకు స్తోత్రము

# నెలకు 5 రోజుల బైబిల్ ట్రైనింగ్

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ 2026 జనవరి 26

వయస్సుతో సంబంధం లేదు, సంఘబేధం లేదు,
అన్ని మతశాఖలవారికి మా ఆహ్వానం

## పురుషులకు, స్త్రీలకు అడ్మిషన్స్ జరుగుచున్నవి

### కోర్స్ కాలపరిమితి : 2 సం॥లు

విద్యార్హతలు : పదవ తరగతి లేక ఆ పైన

**నెలసరి స్టైఫండ్ రూ. 1000**

**ఒరిజనల్ టి.సి. లేదా మార్క్‌లిస్ట్‌గాని తప్పనిసరిగా తీసుకొని రావలెను**

**అందరికి ఉచిత భోజనము, వసతి ఏర్పాటుచేయుబడును**

**ఆసక్తి గలవారు ఈ క్రింది చిరునామాను సంప్రదించండి**

డైరెక్టర్, పి.టి.స్కూలు, తూరంగి, కాకినాడ-16
సెల్: 9849031095, 9441754711
email: **kedarisetti_2000@yahoo.com**
website: www.preacherstrainingschool.in

# బైబిల్‌విద్యనందు ఆసక్తి కలిగినవారందరికి గొప్ప సువర్ణావకాశం

## దూరవిద్యాభ్యాసము ద్వారా బైబిల్ తర్ఫీదు (డిస్టన్స్ ఎడ్యుకేషన్) సంఘ భేదము లేదు

### మీ ఇంటివద్ద నుండి B.Th. డిగ్రీ పొందవచ్చును

### కోర్సు వ్యవధి : 18 నెలలు, 4 సెమిస్టర్స్ తెలుగు మీడియం

**గమనిక** ఇందు జాయిన్ అవుటకు స్త్రీ, పురుషులకు అవకాశము కలదు. ఏ మతశాఖవారైనా జాయిన్ కావచ్చును ఆసక్తి గలవారు మా వద్దకు వచ్చి తీసుకొన్నట్లయితే 1వ సెమిస్టర్ బుక్స్ రూ.750 అగును లేక ఈ దిగువ నెంబర్‌కి రూ.850 పే చేసిన యెడల మీకు కావలసిన మెటీరియల్ అంతా ఇంటికి పంపించగలము. వివరములకు 9441754711 సంప్రదించగలరు. దీనికి ఎటువంటి స్టైఫండ్ ఇవ్వబడదు.

Phone Pay or Google Pay

9441754711 Devisetti Sathish Naidu

మరియు మీ అడ్రస్ వాట్సప్‌లో పంపించగలరు

సెమిస్టర్ పరీక్షలు ప్రతీ సంవత్సరం ఏప్రిల్ ఆఖరి వారము మరియు డిశంబరు రెండవ వారములో జరుగును. పరీక్షలు మూడు రోజులు (మంగళ, బుధ, గురు) జరుగును. ఈ మూడు రోజులు మీకు భోజనము మరియు వసతి ఉచితము. గురువారం మధ్యాహ్నంతో పరీక్షలు అగును. మధ్యాహ్నం భోజనము చేసి వెళ్ళిపోవచ్చును.